# ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులు

## (Worthy of Suffering Disgrace for the Name)

**అపొ. కార్య. 5 అధ్యాయము**

దేవుడు, యేసుక్రీస్తు: అధిపతి, రక్షకుడు, పరిశుద్ధాత్మ, దేవదూతలు, అపొస్తలులు, సంఘము, అననీయ, సప్పీరా, సాతాను, దురాత్మలు, యూదులు: మహాసభ, ప్రధాన యాజకుడు, సద్దూకయ్యులు, గమలీయేలు.

దృశ్యము-1. 5:1-11. అంతరంగమందు నివసించు పరిశుద్ధాత్మతో సహవాసము గలిగిన క్రైస్తవులకు అబద్ధము చెప్పుట రహస్య అభ్యాసము కాకూడదు.

ఎ. కొంతమంది మొదటి క్రైస్తవుల అభ్యాసమును గూర్చి లూకా "ఉపకథ"ను తెలిపెను. యెరూషలేము పరిసర ప్రాంతమందలి క్రైస్తవులు తమ ఆస్తులను అమ్మి ఆ డబ్బును అపొస్తలుల పాదముల యొద్ద పెట్టిరి. దూరము నుండి వచ్చిన సహోదరులు యెరూషలేములో ఉండుటకు ఇది సహాయపడును.

బి. అననీయ సప్పీరాలు దానము చేసెడి గుంపులో లెక్కించబడవలెనని ఆశపడి "అంతయు ఇచ్చినప్పటికి" కొంతడబ్బు దాచుకొనిరి. పేతురు ప్రశ్నించినప్పుడు వారు అబద్ధముచెప్పిరి. వారు పరిశుద్ధాత్మతో అబద్ధముచెప్పిరని అది దేవునితో అబద్ధము చెప్పినట్టేనని పేతురు చెప్పెను. వారు అబద్ధము చెప్పిరని ఆధార పూర్వకముగా సంఘమునకు స్పష్టమైనందున వారు అక్కడే పడిచచ్చిరి. ఎవరో చెప్పినట్టుగ "దేవుడు క్రూరుడు కాదు కాని భయంకరుడై" యున్నాడు.

సి. "ఇది వ్యక్తిగతముగా ఇష్టపడి" ఇచ్చే కార్యక్రమము. దీని ద్వారా సంఘము ఆధారము లేని క్రైస్తవుల యొక్క అవసరములు తీర్చును వారు అపొస్తలులతో కలిసివుంటూ క్రీస్తు యొక్క బోధలు వినుటకు అది మంచి అవకాశము. యోహాను 16:12-15 చూడుము.

డి. రెండు పాఠములు:

1. విధేయత చూపిన వారందరికి పరిశుద్ధాత్మ అనుగ్రహించబడునని యేసు చెప్పినప్పుడు (2:38,39; 5:32) ఆయన అర్థము 24/7 (రోజుకు 24 గంటలు వారమునకు ఏడురోజులు) అని. దేవుని ఆత్మ దేవుని సంగ తులు ఎరుగును (1 కొరింథీ. 2:11) అలాగే క్రైస్తవుల మనసులను, చర్యలను ఎరుగును.

2. క్రీస్తు రాజ్యములో ఇచ్చుట అను కార్యక్రమము ఎల్లప్పుడు అవసరము నకు స్పందించునది. మొదట అవసరమును కనపరచుట అది అర్థము చేసుకొనిన తరువాత ఇచ్చే వారి నిర్ణయమైయుండును (ఇవ్వండి వాటిని ఖర్చుపెట్టే మార్గము కనుగొందుమని కాదు). అయినప్పటికి అది ఇచ్చు వాని హృదయమునకు సంబంధించిన అభ్యాస ప్రదర్శన. (అభ్యాసము లేకపోతే హృదయములో ప్రేమలేనట్లే). (2 కొరింథీ. 8:8) చూడుము. ఈనాడు కూడ పరిశుద్ధాత్మ సహవాసము అను సిద్ధాంతము విలువైనదని ఇంకను మనము గుర్తుంచుకొనవలసిన అవసరమున్నది. "సంఘమంతటికి, ఈ సంగతులు వినిన వారికందరికి మిగుల భయము కలిగెను" 5:11.

దృశ్యము-2. 5:12-16. యెరూషలేములోని సొలొమోను మంటపము యొద్ద ఈ దృశ్యము చోటు చేసుకొనెను.

ఎ. కనీసము 5000 మంది మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందిన విశ్వాసుల సమూహము అక్కడుండెను. యెరూషలేము చుట్టు ప్రక్కల పట్టణముల నుండి చేరివచ్చిన గుంపులు, పట్టణపువాసులు అక్కడుండిరి. అక్కడ రోగులను స్వస్థపరచుచుండుటను బట్టి ఆ వీధంతయు ఆసుపత్రి లాగా కనబడెను.

బి. అపొస్తలులు అద్భుత కార్యములను సూచక క్రియలను చేయుచుండిరి. దురాత్మలు కొందరిలోనుండి బయటికివచ్చెను. అదే సమయములో అపొస్తు లులు కొంతకాలము క్రితమే సిలువ వేయబడిన యేసును గూర్చి ప్రకటించు చుండిరి. ఎక్కువమంది పురుషులును, స్త్రీలును నమ్మి వారితో చేర్చబడిరి.

దృశ్యము-3. 5:17-20. ప్రధాన యాజకుడు, వారి బృందము, సద్దూకయ్యులు మరియు ప్రభువు పక్షమునుండు వారి మధ్య ప్రత్యక్ష పోరాటము.

ఎ. ఈ సారి సద్దూకయ్యులు అపొస్తలులందరిని చెరలో పెట్టిరి. ప్రభువు దూత వారిని వెలుపలికి తీసుకొని వచ్చి "మీరు వెళ్ళి దేవాలయములో నిలువబడి ఈ జీవమును గూర్చిన మాటలన్నియు చెప్పుడని వారితో అనెను."అపొ. కార్య. 5:20

బి. అపొస్తలులకు తీర్పు తీర్చుటకు మహా సభ కూడియుండగా ఒకడు వచ్చి "ఇదిగో మీరు చెరసాలలో వేయించిన మనుష్యులు దేవాలయములో నిలిచి ప్రజలకు బోధించుచున్నారని వారికి తెలిపెను" 5:25. వారు అపొస్తలులను బహు జాగ్రత్తగా వారి యెదుటకు తీసుకొని వచ్చిరి. ఎందుకంటె ప్రజలు వారిని రాళ్ళతో కొట్టుదు రేమోనని భయపడిరి.

సి. యోహాను, పేతురులకు జరిగినట్లుగా ఈ విచారణ సభ మరల జరిగినది. అ.కార్య. 4:5-22 చూడుము. ప్రధానయాజకుడు: "మీరు ఈ నామముబట్టి బోధించకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింప లేదా"? తరువాత "ఈ మనుష్యుని హత్య (రక్తము) మా మీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారా?" అని సరైన రీతిగానే వారిమీద నేరము మోపచూచిరి. 5:28

అపొస్తలులు: "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా." 5:29. మరల ఆ యూదా నాయకులే యేసును చంపిరని చెప్పిరి. మరల ఇలా చెప్పిరి, "ఇశ్రాయేలునకు మారుమనస్సును, పాప క్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతిగాను రక్షకునిగాను తన దక్షిణహస్త బలము చేత హెచ్చించియున్నాడు." 5:31

డి. "మహాసభ ఈ మాట వినినపుడు అత్యాగ్రహము తెచ్చుకొని వీరిని చంప నుద్దేశించెను." 5:33. గమలీయేలు అపొస్తలుల కొరకు విజయవంతముగా జోక్యము చేసుకొనెను. వాక్యము ప్రకటించకూడదని కొట్టించి ఆజ్ఞాపించిన తరువాత, "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని ఎంచబడుటకు వారు సంతోషించుచు మహాసభ నుండి వెళ్ళిపోయిరి." 5:41. "దినదినము" యేసుక్రీస్తు యొక్క సువార్త కార్యక్రమము దేవాలయములోను, ఇండ్లలోను కొనసాగెను. సందేశమేనగా : యేసే క్రీస్తు.

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. దృశ్యము -1. దేవుని రాజ్యముపై యేసు నాయకత్వములో ఉన్న పౌరులకు ఇచ్చే మొదటి అభ్యాసము.

1. 1 కొరింథీ. 8:8, ప్రకారము, యేసు రాజ్యము యొక్క కొరింథీ పౌరులతో ఇచ్చుటను గూర్చి వారికి ఆజ్ఞాపించుట లేదని పౌలు చెప్పాడు. యేసు యొక్క పౌలు పంచుకునే కార్యక్రమములో ఇచ్చే వ్యక్తికి ఇవ్వడంలో గల ఉద్దేశము ఏమిటి?
2. ఇచ్చే వ్యక్తి యొక్క ప్రయోజనార్థం యేసు యొక్క ఇచ్చుట అనే కార్యక్రమ మందలి ఉద్దేశమును బట్టి, మొదట తెలియజేయబడినది ఏమిటి?

   ఎ. ఆర్థిక సహాయం కొరకు పిలుపు బి.ఆర్థిక సహాయం కొరకైన అవసరత.

   మోషే ధర్మశాస్త్రము క్రింద జీవించిన ఇశ్రాయేలీయుల కొరకు ఈ ఇచ్చే కార్యక్రమము ఏ విధముగా వ్యత్యాసమైనదిగా ఉండెను?
3. ఇచ్చుట అనే మొదటి కార్యక్రమము ప్రభువు సంఘములోని గ్రహీతలకై ఎందుకు ప్రవేశపెట్టబడింది?
4. అననీయ మరియు సప్పీరాలు వారు తమ కానుకను ఇవ్వడంలో ఏ భావ మందు రెండు రకాల ఉద్దేశమును కలిగియుండిరి? వారు ఇవ్వడంలో అనుకూలమగు ఉద్దేశములు లేదా ఉద్దేశము ఏమిటి?
5. సప్పీరా తన భర్తవలెనె తాను కూడా సత్యవంతమైనదిగా ఉండవలసిన బాధ్యత కలిగి యుండెనా?
6. "క్రీస్తునందు" క్రైస్తవులు దేవునితో కలిగియున్న క్రొత్త సంబంధమును గూర్చి అననీయ మరియు సప్పీరా మరిచిపోయియుండవచ్చనే విషయం ఏమిటి?
7. సంఘము ఎదుట వారు మరణించేలా అతిత్వరితమైన చర్యను దేవుడు ఎందుకు తీసుకున్నాడు?

బి. దృశ్యము -2. యెరూషలేములో యేసు యొక్క సువార్త కూడిక.

1. ఏ వివిధ మార్గములలో యేసు తాను రాజుగా ఈ కూడికలో అపొస్తలులకు సహాయము చేస్తుండెను?
2. ప్రజలను మార్చుటకు అవసరమైన శక్తి ఈ కూడికలో బయలుపరచబడినది, అది ఏమిటి?

సి. దృశ్యము -3. యూదా నాయకత్వము మరియు రాజైన యేసు మధ్య నేరుగా ముఖాముఖి కూడిక.

1. యూదా నాయకులు గతంలో కంటే ఈ సువార్త కూడిక పట్ల ఏ విధంగా వ్యత్యాసమైన రీతిలో ప్రతిస్పందించారు?
2. నాయకుల చర్య పట్ల యేసు ఎలా స్పందించాడు?
3. ఈ దృశ్యమందు ఎంత మంది అపొస్తలులు చేర్చబడియున్నారు?
4. రెండవ మారు అపొస్తలులను యూదా నాయకులు బంధించిన తీరు ఏమిటి?
5. ఈ వృత్తాంతమందు మహా సభ యొక్క రెండు దృశ్యములు ఏ విధముగా సమానమైనవిగా ఉండెను?
6. యూదా నాయకులు బలంగా త్రోసి పుచ్చిన అపొస్తలుల వర్తమానమందలి సారాంశము చేత అపొస్తలులు ఏమి స్థాపించారు?
7. యూదా నాయకుల బెదిరింపులకు అపొస్తలుల యొక్క స్థిరమైన స్పందన ఏమిటి?
8. మరణ భయము నుండి అపొస్తలులను రక్షించినది ఎవరు?
9. అపొస్తలులు కూడికను ఆనందించుచూ ఎందుకు విడిచి పెట్టారు?
10. ఉపదేశకులను యూదా నాయకులు భౌతికంగా ద్వేషించిన తరువాత యెరూషలేములో యేసు యొక్క సువార్తీకరణ కార్యములును గూర్చి వివరించండి.